nipuna
Every Wednesday Free Supplement
05.
28 మే 2025
పేజీలు 8

### స్వదేశీ ఏఐ సర్వర్

భారతదేశ మొదటి స్వదేశీ ఏఐ సర్వర్ 'ఆదిపోలీ'ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏప్రిల్ 18న ప్రదర్శించారు. హర్యానా, మానెసర్‌లోని వీవీడీఎన్ టెక్నాలజీస్ అభివృద్ధి చేసిన ఏఐ సర్వర్ ఆదిపోలి 8 జీపీయూ లతో అమర్చి ఉంది. ఆదిపోలి అనేది మలయాళ పదం. మలయాళంలో దీనికి 'అద్భుతం లేదా సూపర్' అని అర్థం.

**భాస్కర్ గుప్తా:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) – అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ ప్రాసెసెస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఏఎంపీఆర్ఐ) డైరెక్టర్‌గా ప్రొఫెసర్ తల్లాడ భాస్కర్ గుప్తా ఏప్రిల్ 24న నియమితులయ్యారు.

# విదేశీ విద్య క్రేజీ.. చదవడం ఈజీ!

**ఉన్నతమైన విద్య, గ్లోబల్ ఎక్స్‌పోజర్ కోసం విద్యార్థులు విదేశాల్లో చదవాలనుకుంటున్నారు. మంచి ఉద్యోగావకాశాల కోసం ఆశపడుతున్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా పిల్లల కలను ఆదరిస్తున్నారు. తమ నుంచి దూరంగా వెళ్తున్నారని తెలిసినా వారి విజయం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఇది వ్యక్తిగత అభివృద్ధి, విజయం, స్థిరమైన భవిష్యత్తుకు దారి అని అనుకుంటున్నారు.**



- అవకాశం దొరికినప్పుడు దాన్ని ఆహ్వానించాలి. కొన్ని దశాబ్దాల క్రితం గ్రాడ్యుయేషన్ తరువాత విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు స్కూల్‌లో ఉన్నప్పుడే సమ్మర్ క్యాంప్స్ అని లేదా ఇంటర్నేషనల్ ఎక్స్‌పీరియన్స్ కోసం అని కొన్ని వారాల సమ్మర్ ప్రోగ్రామ్స్‌కు వెళ్తున్నారు. అలాగే ఎన్నో కాలేజీలు ఇంటర్నేషనల్ యూనివర్సిటీలతో కొన్ని సంవత్సరాలు మన దేశంలో, కొన్ని సంవత్సరాలు అక్కడ చదవడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో 12వ తరగతి తరువాత ఇంటర్నేషనల్ యూనివర్సిటీల్లో గ్రాడ్యుయేషన్ చేస్తున్నారు.

**అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలోనే విదేశాల్లో విద్య ఎందుకు?**

- భారతీయ విద్యార్థులు అండర్‌గ్రాడ్యుయేట్ కోసం విదేశాలకు వెళ్లడానికి ఇష్టపడుతున్నారు. దీనికి కారణాలు..

**1) గ్లోబల్ ఎక్స్‌పోజర్**

- అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో విదేశాల్లో చదవడం వల్ల విద్యార్థులకు అంతర్జాతీయ బోధనా శైలి, కల్చరల్ డైవర్సిటీ, గ్లోబల్ పర్‌స్పెక్టివ్ ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుంది. స్టూడెంట్ లైఫ్ నుంచే మంచి అనుభవం వారికి కలిగే అవకాశం లభిస్తుంది.

**2) ఫ్లెక్సిబుల్ ఎడ్యుకేషన్ సిస్టం**

- విదేశీ విశ్వవిద్యాలయాలు (అమెరికా, కెనడా, యూకే వంటి దేశాల్లో) ఫ్లెక్సిబుల్ కోర్సులను అందిస్తున్నాయి. విద్య కరికులంలో మేజర్, మైనర్ కోర్సులుంటాయి. వారికి కావాల్సిన డిగ్రీకి తగ్గట్టు కొన్ని కోర్సులు తీసుకున్న తరువాత, వారు ఇతర ఇంటర్ డిసిప్లినరీ కోర్సులు ఎంపిక చేసుకోవచ్చు. మనదగ్గర ఎలెక్టివ్స్ ఉన్నా రిజిడ్‌గానే ఉంటుంది.

**3) పోటీతత్వమైన భారత విద్యావ్యవస్థ**

- దేశంలోని టాప్ విద్యా సంస్థల్లో (IITs, AIIMS, IIMs వంటి) ప్రవేశాలకు చాలా పోటీ ఉంటుంది. ఇక్కడ సీట్ల పరిమితి, అధిక ఒత్తిడి ఉంటుంది.
- **విదేశాల్లో ప్రవేశం విస్తృతమైన అంచనా విధానం:** అకడమిక్, ఎక్స్‌ట్రాకరిక్యులర్, స్టాండర్డైజ్ టెస్ట్ స్కోర్స్, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్ వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది.

**4) ఉత్తమ వసతులు, పరిశోధన అవకాశాలు**

- అభివృద్ధి చెందిన దేశాలు అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీలు సమకూరుస్తున్నాయి. పరిశోధనకు అవకాశాలు కల్పిస్తున్నాయి.
- సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ వసతుల నుంచి ఎక్కువగా ప్రయోజనం పొందుతారు. అలాగే ఆధునిక కోర్సుల పట్ల ఆసక్తి ఉన్న వారు వీటివైపు మొగ్గుచూపుతున్నారు.

**5) విదేశాల్లో ఉద్యోగాలు, పర్మనెంట్ రెసిడెన్సీ**

- అక్కడి పద్ధతులకు అలవాటుపడుతూ, అక్కడే ఇంటర్న్‌షిప్ చేసి డిగ్రీ పొందితే పర్మనెంట్ రెసిడెన్సీ లేదా ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వల్ల ఇంటర్నేషనల్ జాబ్ ఎక్స్‌పీరియన్స్ పొందే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి.

**6) లాంగ్-టర్మ్ రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్**

- ప్రాథమికంగా ఖర్చు ఎక్కువగా ఉండవచ్చు. కానీ విదేశీ అండర్‌గ్రాడ్యుయేట్ లాంగ్-టర్మ్‌లో అత్యధిక జీతాలు, అంతర్జాతీయ జాబ్ ఎక్స్‌పీరియన్స్‌తో పాటు త్వరగా ఎదిగేందుకు అవకాశం ఉందని చాలా మంది భావిస్తున్నారు.

**7) తల్లిదండ్రుల మద్దతు, ఆర్థిక ప్రణాళిక**

- తల్లిదండ్రులు ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉన్నవారు ఉన్నారు. లేనివారికి ఎడ్యుకేషన్ లోన్స్ వంటివి అందుబాటులో ఉన్నాయి. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు విజయానికి, జీవితం బాగా ఉండటానికి దీన్ని పెట్టుబడిగా భావిస్తున్నారు.

**శాట్ పరీక్ష**

- ఇలాంటి ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ కోసం స్టాండర్డ్ టెస్ట్ స్కోర్ కావాలి. అలాంటిదే ఒకటి SAT. దీన్ని అమెరికన్ అడ్మిషన్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇటీవల కాలంలో ఇండియన్ యూనివర్సిటీలు కూడా వీటిని ఉపయోగిస్తున్నాయి.
- ఈ స్కోర్‌తో పాటు ఇతర ఎలిజిబిలిటీ ప్రమాణాలు కూడా చూస్తున్నాయి. శాట్‌ని కాలేజ్ బోర్డు నిర్వహిస్తుంది. SAT పరీక్ష స్కోర్ విద్యార్థి గ్రేడ్లను నిర్ధారించడంలో సహాయపడతాయి. వారి హైస్కూల్ గ్రేడ్‌లు తెలిపే దానికంటే మించి వారి బలాన్ని చూపుతాయి.
- SAT ద్వారా గణితం, ఆంగ్లంలో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకోవచ్చు. వీటి ద్వారా వారు కొన్ని స్కాలర్‌షిప్‌లకు కూడా అర్హులు కావచ్చు. వారికి ఏదైనా అదనపు కోర్సుల అవసరం ఉంటుందో అనేది కూడా కళాశాలలు నిర్ధారించుకునే అవకాశం ఉంది.

**శాట్ విధానం**

- డిజిటల్ SAT ఒక మల్టీ స్టేజ్ అడాప్టివ్ టెస్ట్. సాధారణ భాషలో చెప్పాలంటే దీనిలో రెండు విభాగాలుంటాయి. మొదటి విభాగంలో ఎలా పెర్ఫామ్ చేశారో అనే దాని ఆధారంగా రెండో విభాగంలో ప్రశ్నల కఠిన స్థాయి నిర్ణయిస్తారు. మొదటి మాడ్యూల్లో ఈజీ, మీడియం, డిఫికల్టీ ప్రశ్నలు మిక్స్‌డ్‌గా ఉంటాయి.
- డిజిటల్ SAT పరీక్షలో రెండు విభాగాలుంటాయి. అవి.. రీడింగ్ అండ్ రైటింగ్, మ్యాథ్స్. రీడింగ్ అండ్ రైటింగ్ విభాగంలో 54 ప్రశ్నలను పూర్తి చేయడానికి 64 నిమిషాలు, మ్యాథ్స్ విభాగంలో 44 ప్రశ్నలకు 70 నిమిషాల సమయం ఉంటుంది.
- ప్రతి విభాగంలో రెండు మాడ్యూల్లు ఉంటాయి. రెండు మాడ్యూల్లకు సమాన సమయం ఇస్తారు. ప్రతి రీడింగ్ అండ్ రైటింగ్ మాడ్యూల్‌కు 32 నిమిషాలు, ప్రతి మ్యాథ్స్ మాడ్యూల్‌కు 35 నిమిషాలు ఉంటుంది.
- ఈ రెండు విభాగాల మధ్యలో 10 నిమిషాల విరామం ఉంటుంది. డిజిటల్ SAT పరీక్షకు మొత్తం సమయం 2 గంటల 14 నిమిషాలు. ప్రతి మాడ్యూల్లో సమయం ముగిసే వరకు విద్యార్థులు ప్రశ్నల మధ్య ముందుకు, వెనక్కు వెళ్లవచ్చు.

**రీడింగ్ అండ్ రైటింగ్ విభాగం**

- విద్యార్థుల రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌ని ఈ సెక్షన్ పరీక్షిస్తుంది. వీటికి సంబంధించిన ప్రశ్నలు కింది విధంగా డిస్ట్రిబ్యూట్ అయి ఉంటాయి.
- 28% ప్రశ్నలు సందర్భానికి అనుగుణంగా పదాల అర్థం, టెక్స్ట్ స్ట్రక్చర్, పర్పస్, కనెక్షన్స్‌పై ఉంటాయి.
- 26% ప్రశ్నలు సెంట్రల్ ఐడియా, డీటెయిల్స్, ఎవిడెన్స్, ఇన్ఫెరెన్స్‌పై ఉంటాయి.
- 26% ప్రశ్నలు స్టాండర్డ్ ఇంగ్లిష్ కన్వెన్షన్స్
- 20% ప్రశ్నలు రెటోరికల్ సింథసిస్, ట్రాన్సిషన్స్ మీద ఉంటాయి.

**స్కోర్ ఎలా పెంచుకోవాలి**

- గ్రామర్ కాన్సెప్ట్స్ నేర్చుకోవాలి. రీడింగ్ కాంప్రహెన్షన్ ప్రాక్టీస్ చేయాలి.
- రీడింగ్ స్కిల్స్ కోసం ఇంటర్నేషనల్ పేపర్స్, లిటరేచర్, హిస్టరీ, సోషల్ సైన్సెస్‌కి సంబంధించిన నవలలు చదవాలి. టేబుల్స్ గ్రాఫ్స్ ఉన్న ఆర్టికల్స్‌ని అనలైజ్ చేయాలి. ఆంగ్ల పదాలపై పట్టు పెంచుకుంటే ఎంతో ఉపయోగపడుతుంది.
- మ్యాథమెటికల్ సెక్షన్‌లో ప్రశ్నలు విద్యార్థులు హై స్కూల్ లెవల్‌లో చాలావరకు ఉంటాయి.
- 35 ప్రశ్నలు– ఆల్జీబ్రా, 35% అడ్వాన్స్‌డ్ మ్యాథ్స్, 15% ప్రాబ్లమ్ సాల్వింగ్, డేటా అనాలిసిస్, 15% జామెట్రీ, ట్రిగనోమెట్రీ నుంచి ఉంటాయి.

**మ్యాథ్స్‌లో స్కోర్ ఎలా పెంచుకోవాలి?**

- కాన్సెప్ట్ క్లారిటీ ఉండాలి. క్యాలిక్యులేషన్ తప్పులు చేయకూడదు. స్పీడ్‌గా, కరెక్ట్‌గా సాల్వ్ చేయాలి. వర్డ్ బేస్ట్ ప్రాబ్లమ్స్ చదివి చేయగలగాలి.
- డిజిటల్ SAT కూడా పాత విధానంలాగే 400–1600 స్కోర్ స్కేల్ పై మూల్యాంకనం జరుగుతుంది. ప్రతి విభాగానికి విద్యార్థులు 200 నుంచి 800 మధ్యలో స్కోర్‌ను పొందుతారు. అంటే రీడింగ్ అండ్ రైటింగ్ విభాగానికి ఒక స్కోర్, మ్యాథ్స్ విభాగానికి మరో స్కోర్ ఇస్తారు. ఈ రెండు విభాగాల స్కోర్లను కలిపి మొత్తం SAT స్కోర్ 400 నుంచి 1600 మధ్యగా ఉంటుంది.

**శాట్ ఫీచర్స్**

- డిజిటల్ మోడ్‌లో విద్యార్థులకు కింది ఫీచర్స్ అందుబాటులో ఉంటాయి.
- **మార్క్ ఫర్ రివ్యూ:** విద్యార్థులు ఏ ప్రశ్ననైనా సెలెక్ట్ చేసి ఆ మాడ్యూల్ సమయం ముగిసే వరకు తిరిగి ఆ ప్రశ్నకు సులభంగా క్వశ్చన్ ప్యాలెట్‌లో చూసి వెళ్లవచ్చు.
- **పరీక్ష టైమర్:** స్క్రీన్‌పై టైమర్ కనిపిస్తూ, మిగిలిన సమయాన్ని చూపిస్తుంది.
- **బిల్ట్ ఇన్ క్యాలిక్యులేటర్:** మ్యాథ్స్ విభాగం మొత్తం కోసం ఒక అంతర్గత క్యాలిక్యులేటర్ అందుబాటులో ఉంటుంది.
- **వ్యక్తిగత క్యాలిక్యులేటర్:** విద్యార్థులు సొంతంగా College Board ఆమోదించిన క్యాలిక్యులేటర్‌ను కూడా తీసుకెళ్లవచ్చు.
- **సాధారణ సూత్రాల జాబితా:** అవసరమైన మ్యాథ్స్ ఫార్ములా రిఫరెన్స్ లిస్ట్ ఇస్తారు.
- **హైలైట్, నోట్‌మేకింగ్:** ప్రశ్నలోని ఏదైనా భాగాన్ని హైలైట్ చేసి, స్వయంగా నోట్ కూడా వేసుకోవచ్చు.
- వీటివల్ల పరీక్ష సులభంగా రాయగలుగుతారు.

**పరీక్ష తేదీలు**

- ఈ పరీక్ష సంవత్సరంలో పలుమార్లు నిర్వహిస్తారు. ఇంట్రెస్ట్ ఉన్న కాలేజీ అడ్మిషన్ సైకిల్‌ని బట్టి పరీక్ష తేదీని ప్లాన్ చేసుకోవచ్చు. సాధారణంగా 11 లేదా 12లో పరీక్ష రాస్తారు. కొన్ని ఇండియన్ యూనివర్సిటీలు లేటెస్ట్ ఇయర్ పరీక్ష స్కోర్లు అడిగే చాన్స్ ఉంది. జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. వచ్చే అకడమిక్ ఇయర్‌లో పరీక్ష తేదీలు విడుదలయ్యాయి.

https://satsuite.collegeboard.org/sat/dates-deadlines

- పరీక్ష ఫీజు సుమారు 111 డాలర్లు (దాదాపు పది వేల రూపాయలు) ఉంటుంది.
- ఆన్‌లైన్ పరీక్షకు కంప్యూటర్ డివైజ్ అవసరం ఉంటుంది. కాబట్టి ఆ డివైజ్ తీసుకెళ్లాలి. దీని గురించిన వివరాలు జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రాక్టీస్ కోసం బ్లూ బుక్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అలాగే కావాల్సిన సాఫ్ట్‌వేర్ కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- పరీక్ష స్కోర్లు ఏ యూనివర్సిటీకి పంపించాలనుకుంటున్నారో అది మీ పోర్టల్ ద్వారా కాలేజీ కోడ్ ఉపయోగించి పంపాలి. వీకెండ్ పరీక్ష రాసిన వారు సుమారు 4 కాలేజీల వరకు ఫ్రీ గా స్కోర్ రిజిస్ట్రేషన్ అప్పటి నుంచి పరీక్ష రాసిన 9 రోజుల్లోపు పంపించవచ్చు. లేదంటే 14 నుంచి 31 డాలర్ల ఫీజు ఉంటుంది.
- అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతో పాటు ఐరోపా, ఆసియాలోని దేశాల్లోని కొన్ని యూనివర్సిటీలు ఈ స్కోర్‌ని పరిగణనలోకి తీసుకుంటున్నాయి.

**వివరాలు ఇక్కడ చుడండి.**

https://international.collegeboard.org/find-universities-that-recognize-sat

**వెబ్‌సైట్:**
https://satsuite.collegeboard.org/digital

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 73866 60269
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM

## నోటిఫికేషన్స్

### యూపీఎస్సీలో...

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 493
**పోస్టులు:** లీగల్ ఆఫీసర్, ఆపరేషన్స్ ఆఫీసర్, సైంటిఫిక్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, రీసెర్చ్ ఆఫీసర్, సైంటిస్ట్ బీ, అసిస్టెంట్ కంట్రోలర్
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జూన్ 12
**వెబ్‌సైట్:** https://upsc.gov.in

### ఎన్‌టీపీసీలో...

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 150
**పోస్టులు:** డిప్యూటీ మేనేజర్
**విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, సీ అండ్ ఐ
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జూన్ 9,
**వెబ్‌సైట్:** www.ntpc.co.in

### ఎన్‌ఎండీసీలో...

హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ) లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 995
**పోస్టులు:** ఫీల్డ్ అటెండెంట్, మెయింటెనెన్స్ అసిస్టెంట్, బ్లాస్టర్, ఎంసీఓ (ట్రెయినీ), మెషినిస్ట్, ఫిట్టర్, వెల్డర్
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జూన్ 14
**వెబ్‌సైట్:** https://www.nmdc.co.in/careers